క్లుప్తంగా

సజావుగా ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ రాజేష్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఒక మినీ అంగన్‌వాడీ కార్యకర్త , నాలుగు ఆయా పోస్టులకు 12 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో సమాచారం ఇస్తామని అధికారులు తెలిపారు.

ఇఫ్తార్ విందుతో పుణ్యఫలం

రాయదుర్గంటౌన్: రంజాన్ మాసంలో దీక్షాపరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో పుణ్యఫలమని మక్కా మసీదు ఇమామ్ ముఫ్తి నూర్ మొహమ్మద్ అన్నారు. ఓబుళాచారి రోడ్డు వద్ద ఉన్న మక్కా మసీదులో కాలనీకి చెందిన కొందరు ముస్లిం యువకులు మంగళవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మగ్‌రిబ్ నమాజ్ అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల శాతం పెరగాలి



మాట్లాడుతున్న ఏపీడీ జయకుమార్

రాయదుర్గం: ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల శాతం మరింత పెరిగేలా సిబ్బంది కృషి చేయాలని ఏపీడీ జయకుమార్‌బాబు ఆదేశించారు. స్థానిక డ్వామా కార్యాలయంలో క్లస్టర్‌లోని ఏడు మండలాలకు చెందిన ఏపీఓ, ఈసీ, టీఏలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. సీజన్ ప్రారంభం కావడంతో ఉపాధి పనులు అన్నీ చోట్ల ఊపందుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలం నుంచి రోజుకు 5 వేలకు మంది కూలీలు తగ్గకుండా హాజరవు కావాలన్నారు. ఈ విషయం లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రూ.257 నుంచి రూ.272కు పెంచిన కూలీ వ్యత్యాసం క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలన్నారు.

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోండి

బెళుగుప్ప: మండలంలో భూములు కొనుగోలు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ పృథ్వీసాగర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన రైతులు సమీపంలోని రైతుభరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారు.

జూదరుల అరెస్ట్

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డి గ్రామ శివారు ప్రాంతంలో పేకాట కేంద్రంపై మంగళవారం ఎస్‌ఐ క్రిష్ణమూర్తి తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.15,500 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రెండు బార్బర్ షెడ్ల దగ్ధం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి వెనుక వీధి తేరుబావి వద్ద ఉన్న ఓ రెండు బార్బర్ దుకాణాలకు (షెడ్లు) నిప్పంటుకుని దగ్ధమైన ఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ప్రమాదంలో ఓ షెడ్డు పూర్తిగా కాలిపోగా మరో షెడ్డు పాక్షికంగా కాలింది. షాప్‌లు బంద్ చేసి ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దాదాపు రూ.లక్ష నష్టం వాటిల్లిందని షెడ్ల యజమాని వెంకటేశులు వాపోయాడు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరాడు.

ఆహార నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న డాక్టర్ హేమలత

కళ్యాణదుర్గం: ప్రతి ఒక్కరూ ఆహార నియమాలను పాటించాలని ప్రభుత్వాస్పత్రి వైద్యురాలు డాక్టర్ హేమలత సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉమెన్ ఎంపవర్‌మెంట్, జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి అధ్యక్షతన ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రోజూ ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రూప, జంతుశాస్త్ర అధ్యాపకుడు జీఎల్ఎన్ ప్రసాద్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ రుక్మిణి, శ్రీదేవి, పీఎస్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీఎల్ కాంతారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

భావితరాల స్ఫూర్తి ప్రదాత పూలే

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండ: జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గంటౌన్: మున్సిపల్ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ/రాయదుర్గంటౌన్/రాయదుర్గం/శెట్టూరు/వజ్రకరూరు: సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలేను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. దేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారిత ఉద్యమాలకు ఆద్యుడని, చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు సాధు కుళ్లాయిస్వామి, ఈఓ గౌస్‌సాహెబ్, నాయకులు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, చెంగల మహేష్, మీనుగ ఎర్రిస్వామి, బ్యాళ్ల ప్రసాద్, ప్రకాష్, అన్వర్, వాసు, రఫీక్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

- రాయదుర్గం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిల్ సభ్యులు హాజరై మాట్లాడారు. యువత పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని లావణ్య, శ్రీలక్ష్మి, శారద, పోరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, దేవరాజు, మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు పోరాళ్ల శివ, శ్రీరామిరెడ్డి, దివాకర్, శివప్ప, సునార్ ఇస్మాయిల్, బషీర్ అహ్మద్, రామాంజనేయులు, మున్సిపల్ మేనేజర్ కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.
- రాయదుర్గం తహసీల్దార్ కార్యాయంలో పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ జీవన్, సిబ్బంది పాల్గొన్నారు.
- శెట్టూరు మండల కేంద్రంలోని ఆర్డీటీ స్కూల్ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే జయంతి వేడకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైలర్ వన్నూరుస్వామి, నాయకులు ఎమ్మెఎస్ రాయుడు, తిప్పేస్వామి, ఆదిశేషు, మహిళలు, యువత పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాసులు, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యాయుడు మహబూబ్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

కళ్యాణదుర్గం: మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని బ్యాక్‌వర్డ్ మైనార్టీ కమ్యూనిటీ ఉద్యోగుల ఫెడరేషన్ సభ్యులు అన్నారు. బహుజన ఉద్యమకారుల జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ప్రతి మహనీయులు ఛత్రపతి శివాజీ, మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఒకే నెలలో రావడం శుభ సూచికమన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు సురేష్‌బాబు, నాగరాజు, రవిశంకర్, తిప్పేస్వామి, ఫల్గుణ ప్రసాద్, ఓబుళపతి, జగదీష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా వసంతోత్సవం



వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

వజ్రకరూరు: మండల కేంద్రంలో జనార్దన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వసంతోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలతో పాటు పల్లకీ సేవ, వసంతోత్సవం, అమృతోత్సవం తదితర కార్యక్రమాలు చేపట్టారు. వజ్రకరూరుతో పాటు చట్టుపక్కల గ్రామాల ప్రజ లు పెద్దసంఖ్ లో ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఈఓ అంగదాల క్రిష్ణయ్య, అర్చకుడు నరసింహమూర్తి, దేవదాయ శాఖ సిబ్బంది లాలేష్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు, ధర్మకర్తల మండలిసభ్యులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, జేసీఎస్ మండల కన్వీనర్ రా చన్నగౌడ్, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు నాయకులు రాకెట్ల బాబు, రఘుపతి, మధు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెన్నహోబిలంలో దేవదాయశాఖ అధికారులు

ఉరవకొండ రూరల్: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మంగళవారం దేవదాయశాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలు, శాలహార నిర్మాణం, రాజగోపురం, ప్రాకారం, శాండీ బ్లాస్టింగ్ తదితర పనులకు నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఈఈ సతీష్, డిప్యూటీ ఇంజినీర్ శ్రీనివాస్ ప్రసాద్, ఈఓ కె.విజయ్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.



పెన్నహోబిలాన్ని సందర్శించిన దేవదాయశాఖ అధికారులు

వైభవంగా మారెమ్మ, పోలేరమ్మ ఉత్సవాలు



రాయదుర్గం రూరల్: పూజలందుకున్న పోలేరమ్మ, మారెమ్మ దేవతలు



బ్రహ్మసముద్రం: పిల్లలపల్లిలో అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్: మండలంలోని కెంచానపల్లిలో మంగళవారం మారెమ్మ, పోలేరమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఊరు దేవర సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన చేపట్టారు. గ్రామంలో కుంభమేళా నిర్వహించి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామస్తులతో పాటు కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ భారతి, గ్రామపెద్దలు ఆంజనేయులు, సూర్యప్రకాష్ , గాజుల వెంకటేశులు మల్లికార్జున, బుజ్జి , గొల్ల శివప్ప, మురారి, గొల్ల కావడప్ప, కావలి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

కువ్వాడమ్మ జాతర

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లిలో కువ్వాడమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బోనాలు, డప్పు వాయిద్యాల నడుమ పోతురాజులు విన్యాసాలు, నాట్యాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారి ఆలయం ఎదుట గావు మహోత్సవం చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎస్‌ఐ పరుశురాముడు సిబ్బందితో కలసి బందోబస్తు నిర్వహించారు.

సవారమ్మ ఉత్సవాలు

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రం గ్రామంలో సవారమ్మ దేవత జాతర ఉత్సవాలను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మ వారి ఉత్సవ విగ్రహాన్ని సమీపంలోని వేదావతి హగరిలో జలధికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మంజునాథ, గ్రామస్తులు గంధవీడి తిప్పేస్వామి, శ్రీపతి, హంపన్న, పూసల రుద్రప్ప, పూసల తిప్పేస్వామి, మల్లేశ్, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముందుగా ఆస్తి పన్ను చెల్లిస్తే రాయితీ



ఆస్తి పన్ను చెల్లించేందుకు మున్సిపాలిటీలోని కౌంటర్ వద్ద క్యూకట్టిన యజమానులు

రాయదుర్గంటౌన్: మున్సిపాలిటీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను ముందస్తుగా చెల్లిస్తే మొత్తం సొమ్ములో ఐదు శాతం రిబేట్(రాయితీ) పొందవచ్చని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్థిక సంవత్సరం ముగింపులో ఆస్తి పన్నుపై వడ్డీ మినహాయింపు ఇచ్చిన ప్రభుత్వం తాజాగా ఈ నెలాఖరు వరకూ ప్రస్తుతం ఆస్తి పన్ను యజమానులు ముందస్తుగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఆఫర్‌ను ప్రకటించింది. దీంతో ఆస్తి, ఖాళీ స్థలం పన్నులను చెల్లించేందుకు రాయదుర్గం మున్సిపాలిటీలోని పన్ను చెల్లింపు కౌంటర్ వద్ద క్యూ కడుతున్నారు. ఏప్రిల్ ఆఖరు వరకూ ముందస్తు పన్నులు చెల్లించే వారికి ఐదు శాతం రిబేట్ కల్పించడం మంచి అవకాశంగానే చెప్పవచ్చు. దీంతో యజమానులు రాయితీ మిగిలుతుందనే ఉద్దేశ్యంతో చెల్లింపులు చేస్తున్నారు. ఐదు శాతం రాయితీపై జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లో మంచి స్పందన లభిస్తోంది. ప్రభుత్వం కల్పించిన రిబేట్ పన్ను కట్టే యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి కోరారు. రాయితీ విషయాన్ని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కూడా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం: కేజీబీవీలో ఇంటర్, 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ నాగజ్యోతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి ఇంటర్ బైపీసీలో 40 సీట్లు, 6వ తరగతిలో 40 సీట్లు ఉన్నాయన్నారు. 7వ తరగతిలో ఒక సీటు ఖాళీగా ఉందన్నారు. ఈ నెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అనాథలు, ఆరుబయట పిల్లలు, బడి మానేసిన వారు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలు అర్హులన్నారు.

27 నుంచి ఆంగ్ల శిక్షణ శిబిరం

కళ్యాణదుర్గం: యువతీ యువకులకు ఈ నెల 27 నుంచి ఉచిత ఆంగ్ల శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు, రిటైర్డ్ లెక్చరర్ మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక దొడగట్ట రోడ్డులోని జ్యోతిర్మయి బాలికల జూనియర్ కళాశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణం, బాడీ లాంగ్వేజ్, వ్యక్తిత్వ వికాసం, ఇంటర్వ్యూ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్ స్కిల్స్ తదతర వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. 9వ తరగతి పూర్తి చేసి డిగ్రీ వరకూ చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. వివరాలకు 9849086826, 9985656726, 6281883733 నంబర్లను సంప్రదించాలన్నారు.

14న గ్రామసభలు నిర్వహించాలి

రాయదుర్గం రూరల్: మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 14న సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించాలని ఎంపీడీఓ కొండయ్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామసభల్లో పంచాయతీల్లో అమలు చేసే కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, కార్యకలాపాల స్థితి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, బడ్జెట్ తదితర అంశాలపై చర్చించాలన్నారు. సమావేశం జరిగే స్థలం, సమయం గురించి ప్రజాప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని ఆయన సూచించారు. సమావేశాలకు సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

నివాళి

వజ్రకరూరు: మండలంలోని గంజికుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచు ఆవుల వెంకట్రాముడు తండ్రి నాగన్న(89)సోమవారం రాత్రి మృతిచెందారు. మంగళవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి ఆ గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వే సి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో తట్రకల్లు గ్రామానికి చెందిన మలిశెట్టి గంగమ్మ(55) మృతిచెందడంతో.. కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వె ం కటరెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి'

రాయదుర్గంటౌన్: నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నామంటూ నారాయణ విద్యా సంస్థల బృందం ప్రచారం చేస్తోందని, విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ డిమాండ్ చేశారు. నారాయణ విద్యా సంస్థలు మందుస్తు ప్రచారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం విచారకరమన్నారు. అధికారులు చర్యలు చేపట్టని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్



ఉరవకొండ రూరల్: కౌకుంట్ల పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



కంబదూరు: మర్రిమాకులపల్లిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, సర్పంచ్ బాపూజీ



కళ్యాణదుర్గం: మల్లిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాయదుర్గం/గుమ్మఘట్ట: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఊరు, వాడా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. పార్టీ గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రణాళికబద్ధంగా నిర్వహించేలా మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పటిష్ట చర్యలు చేపట్టారు. గత టీడీపీ హయాంలో అవినీతి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీలో చేస్తున్న అభివృద్ధిపై ఇంటింటా వివరిస్తున్నారు. ప్రతి ఇంటి గుమ్మం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించడంతో పాటు సెల్‌ఫోన్లకు అతికించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

- గుమ్మఘట్ట మండలంలోని కలుగోడు గ్రామంలో జెడ్పీటీసీ మహేష్, గొల్లపల్లిలో సర్పంచ్ అనంతమ్మ, జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు గౌనికాంతారెడ్డి, బీటీపీ గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, రంగసముద్రం గ్రామంలో కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, బేలోడు గ్రామంలో సర్పంచ్ కోట్ల ఉమేష్, పూలకుంట గ్రామంలో సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నేత్రపల్లిలో సర్పంచ్ వినూత ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

మైనార్టీల వార్డులో అపూర్వ ఆదరణ

ఉరవకొండ/ఉరవకొండ రూరల్/వజ్రకరూరు/విడపనకల్లు: సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు అపూర్వ స్వాగతం పలుకుతూ జగనన్నే మా భవిష్యత్ అంటూ జగనన్న ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతను 1వ వార్డు, ఉల్లిగడ్డల వీధిలోని ముస్లిం కుటుంబాలు ముక్త కంఠంతో నినదించాయి. మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం 1వ వార్డుల్లో నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలన్నారు. గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కౌకుంట్ల పంచాయతీలో..

ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సొంత గ్రామం కౌకుంట్ల పంచాయతీలో మంగళవారం గ్రామ సచివాలయ రూరల్ కన్వీనర్ తేజోనాథ్, వైస్ ఎంపీపీ నరసింహులు, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముత్తులూరి అశోక్ ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ప్రతి ఇంటికీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అతికించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, కర్రెన్న, ఆంజనేయులు, అల్లాబకాస్, లాలుస్వామి, లలితమ్మ, వెంకటేశులు, శ్రీనివాసులు, సునీత తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నింబగల్లు, లత్తవరం, వెలిగొండ, రాయంపల్లి, చిన్నముస్టూరు, రేణుమాకులపల్లి, ఆమిద్యాల,లత్తవరం తాండా, షేక్షానపల్లి, షేక్షానపల్లి తాండా, నెరమెట్ల, వ్యాసాపురం, బూదగవి తదితర గ్రామాల్లో సచివాలయాల రూరల్ కన్వీనర్ తేజోనాథ్, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ నరసింహులు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సుంకన్న, ఎంపీటీసీ ఈశ్వర్, నాయకులు నాగప్ప, రమేష్, వెంకటేష్‌నాయక్, సుంకేనాయక్, రామచంద్రానాయక్, బాలు, ఓబుళపతి, ధనుంజయ, ఎర్రిస్వామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

- వజ్రకరూరు మండలంలోని పొట్టిపాడులో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, నాయకులు మోహన్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.చాబాలలో నిర్వహించిన కార్యక్రమంలో.. సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, సచివాలయ కన్వీనర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.
- విడపనకల్లులోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు బి.సుంకన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం

కళ్యాణదుర్గం/కుందుర్పి/కంబదూరు/శెట్టూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని మండల సచివాలయాల కన్వీనర్ భట్టువానిపల్లి ఆంజినేయులు అన్నారు. మండలంలోని కోడిపల్లి పంచాయతీ మల్లిపల్లి గ్రామంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు చిత్తయ్య, వన్నప్ప, బడప్ప, రామ్మూర్తి, ఓబిలేశు, నాగేంద్ర, కేశవ్‌గౌడ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

- కుందుర్పి మండలంలోని తెనగల్లు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలమ్మ, సచివాలయాల కన్వీనర్ ఈ. రాము, సర్పంచ్‌లు గంగాధర్, వరలక్ష్మి, మహాదేవమ్మ, మాజీ సర్పంచ్ గవప్ప, నాయకులు నింగప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.
- కంబదూరు మండలంలోని కంబదూరు,మర్రిమాకులపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, సర్పంచ్ బాపూజీ, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీటీసీ మల్లేష్, సచివాలయ కన్వీనర్లు రామస్వామి, కిరణ్, బాపూజీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.
- శెట్టూరు మండలంలోని అనుంపల్లి, ములకలేడు, కనుకూరు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పాలయ్య, నాగరాజు, వెంకటేశులు కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీటీసీ బీటీ ప్రకాష్, నాయకులు హరినాథ రెడ్డి, బాలు, పాలక్షి, సురేష్, మారెన్న, శ్రీనివాసులు, సంధ్యారాణి, రాజు, ఈడిగ కిష్టప్ప, చౌడప్ప, రామాంజినేయులు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఉరవకొండ రూరల్: మండలంలోని మోపిడి గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రూరల్ కన్వీనర్ వెలిగొండ నరసింహులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే గ్రామంలో సచివాలయ భవనం ప్రారంభిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీ నర్లు, వలంటీర్లు, గృహసారథులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కణేకల్లు: మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో బుధవారం ఉదయం ఆరు గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి మంగళవారం తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయ భవనాన్ని విప్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

గడ్డివాముల దగ్ధం .. రూ.10 లక్షల నష్టం

విడపనకల్లు: మంటలు చెలరేగి పాల్తూరులో గడ్డి వాములు దగ్ధమయ్యాయి. పాల్తూరులోని హావళిగి గ్రామానికి వెళ్లే మార్గంలో దాదాపు 30 మంది రైతులు గడ్డి వాములు వేశారు. వీరిలో తిప్పేస్వామి, సుంకన్న, వెంకటేశులు, రమేష్, రాముడు, బొమ్మన్న, సురేంద్రకు చెందిన గడ్డి వాములకు మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు మంటరాజేశారు. సమాచారం అందుకున్న ఉరవకొండలోని అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు అదుపు చేసింది. ఏడుగురు రైతులకు సంబంధించిన గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో దాదాపు రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు.